ఏకాంకిక:

# పరమపద సోపానాలు

ంతులు: ఇదిగో...ఎక్కడా నిస్సే..

భార్య: (లోపలినుంచి) వస్తున్నా రెండు నిమిషాలు

పం. రెండు నిమిషాలు కాదు. రెండు రోజులయినా ఆ కూపంలోంచి యివతల పడవు. నిస్సే నేవ్. యిదిగో

భా: (వచ్చి) యిదిగో మసిచేతులు చూడండి. తోముతున్న గిన్నె వదలి వచ్చాను చెప్పండి.

పం: ఛీ ఎప్పుడు పిలిచినా ముళ్లమీద ఉన్నట్టు రావడం. సావకాశం లేకుండా.. ఆ దాసీముండ ఏమయిందీ

భా యివాళ రానని కబురు పంపింది.

పం: చచ్చాంరా భగవంతుడా అయితే యీ మూడురోజులూ నువ్వే తోముకోవాలన్నమాట

భా: ఇది చెప్పడానికా నన్ను పిలిచారు. అవతల దొడ్లో యింకెడు పని ఉంటే, మీ కేకలు వినలేక వచ్చాను.

పం అవును కాదు మరీ మోటువాడి నౌను. నీ తమ్ముడల్లాగ, ఆడగొంతు కేసికొని, ఊపిరిలేనివాడిలా మాట్లాడ్డం చేతకాదు మరి.

భా. అదిగో తొంటిమీద తంతే పళ్లు రాలాయట. మధ్య వాడిమీద పడతారెందుకూ. వాడి దారిని వాడేదో స్వతంత్రంగా రెండు ట్యూషన్లతో బతుకుతున్నాడు. మిమ్మల్ని అర్చుమన్నారా... తీర్చుమన్నారా.

పం: మళ్ళీ మొదలయింది సాధింపు. వాడిని నేనేం రావద్దన్నానా. నిక్షేపంలా నౌకరీ చూపిస్తే ససేమిరా నాకు వద్దని వెళ్లిపోయినవాడు కాదూ. అంతకంటే ఎవరేం చేస్తారు. ఒంట్లో దూరి ఉద్యోగం చేయిస్తారేమిటి.

భా: ఏం చమత్కారంగా మాట్లాడతారండీ చూపించారు ఎల్లాగయితేం ఉద్యోగం నిక్షేపంలా యింటరు ప్యాసయినవాడికి గుమాస్తాగిరయినా కాకుండా, అటెండరీ చేసికోమన్నారుగా. అటెండరీ...

పం: నేనేం తెలివితక్కువగా చెయ్యమనలేదు. అందులో అల్లా ఉంటే చేచాన్సు దొరికినపుడు మనవాడిని యిరికించేయచ్చు గదా అని తాత్కాలికంగా చెయ్యమన్నాను.

భా: ఎప్పుడో ఏదో వరగ బెడతారని యివాళనుంచీ వెధవ నౌకరీచెయ్యమంటారుటండీ

పం: కాదు. యివతల కూర్చొని మీన మేషాలు లెక్కపెట్టమన్నాను. అవునులే. మంచి చెప్పబోతే యిల్లాగే అవుతుంది. పోనీవాడిని కలెక్టరుగిరీ చెయ్యమను. నేనేం వద్దన్నానా.

భా. కలెక్టరే చేస్తాడో జడ్జీయే చేస్తాడో.. వాడి అదృష్టానికి మనం అడ్డు పడగలమా.

పం: అదిగో మాట పట్టేశావ్. వాడి అదృష్టానికి అడ్డు పడగలమని నేను అన్నానా

భా. లేకపోతే కలెకరుగిరీ చెయ్యమంటారెందుకండీ హేళన కాకపోతేనూ. అవును. నేనంటే గౌరవం

శ్రీ వంగల
వేణుగోపాలాచార్య

ఉంటే నా వాళ్లంటే గౌరవం వస్తుంది. 'మొగుడు ముండా అంటే ముష్టాడుకూడా ముండా భితుం'అన్నాడుట.

పం అయింది. కృతిమించి రాగాన పడింది. నీకు నేను గౌరవం యివ్వక, వాడ వాడలా 'నా పెళ్లాం గయ్యాళిదని', డప్పుకొడుతున్నానా..

భా. మీరు కార్యకూరులు. డప్పు ఎందుకు కొడతారూ.

పం: అని నీ అయితే నీ తమ్ముడికి యీ ఊళ్ళో ఉద్యోగం రాకపోవడానికి నేను కారణం అంటావు అంతేనా.

భా బూడిదగుమ్మడికాయల దొంగంటే బుజాలు చూసికొన్నాడుట. అల్లా అని నేను అన్నానటండీ

పం: అయితే నేను బూడిదగుమ్మడికాయలదొంగని కదూ.. నోరిచ్చాడు భగవంతుడు యిష్టమొచ్చినట్టల్లా వాగడానికి.

భా: దొడ్లో పనిచేసికుంటున్నదాన్ని పిలచి దెబ్బలాట మొదలెట్టారేమిటి..... యివాళ ఘట్టులేదీకాదే.. ...

పం: అదిగో ఘట్టుఅయితే నీతో దెబ్బలాడతానన్నమాట. అవును. జీతం అంతా నీ వాళ్లోపోసి నన్ను చిప్పచేత్తో పుచ్చుకోమంటావు. అల్లా ఎల్లా సాగుతుందీ.

భా: ఎందుకు సాగదూ... పక్కవాటాలో ఉన్న కాంతంగారికి ఆయనజీతం రాగానే బిళ్లకుడుముల్లా ధారపోస్తాడు. ఆయన చేతిలో చిప్ప చూశారా ఎప్పుడయినా.

పం: ఆవిడకేం.. జగజెట్టిలా.. తెలివిగా సంసారాన్ని దిద్దుకొస్తుంది. నీలాగ ఆవాలుపెట్టెలో అర్ధణా దగ్గరినుంచి, పద్దు పుస్తకంలో పదిరూపాయలనోటుదాకా మరచిపోదు

భా: ఒకళ్లని అనడందగ్గరే తెలివి. మొన్న పాలదానికి పది యివ్వబోయి రెండు పదులుయిచ్చారుగా. యింకా నేనున్నాను గాబట్టి సరిపోయింది. తెలియక యింకా ఎంత పోతోందో.

పం: పోనీ నువ్వు తెలివైనదానివి.. అప్సరసవి. గొప్పదానివి పొద్దున్నే ముఖమైనా కడుక్కోనివ్వకుండా యీ దెబ్బలాటేమిటే.

భా: యిది మరీ బాగుంది. మధ్య నేను దెబ్బలాడానా. పనివేళ, గొంతు అరిగేలా పిలచి.. చేతిని మసికూడా ఎండిపోయింది. అన్నట్టు యివాళ ఆదివారంగావును మీకేం తీరుబడిగా దెబ్బలాడుతారు.. అవతల బోలెడుపనుంది.. వెళ్ళాలి బాబూ.

* * *

భా: అన్నం తినగానే బయలు దేరుతున్నారెక్కడికి. ఆదివారమేగా...ఎండ మండిపోతుంటే ఎక్కడికండీ

పం. అనుకున్నంతా అయింది ఒకటికి రెండుసార్లు ఎక్కడికంటే నేగాని మనసుండబట్టదు గుణాలు .

భా బాగుంది.. యిప్పుడే భోజనమయినది గదా.. కాస్సేపు విశ్రాంతిగా ఉండి వెళ్ళమన్నాను గాని, ఆ ఆదివారపు రాచకార్యం పడిపోవాలని కాదు... యిదిగో తమల పాకులు.

పం: అబ్బా. ఊ యింట్లో సున్నం ఉందా. అయిపోయిందా ..

భా: ఏం విచిత్రమండీ. అవును. ఆ కొట్లో, అడ్డదిడ్డంగా, నానా గడ్డి వేసి

చూస్తే కర్చీ అయితే అప్యాయంగా నోట్లో వేసికుంటారు గానీ...యివిగో నీళ్లు.

పం : వాడు యిల్లా కర్చీ కడితే తెలిసి వచ్చేది వాడికి. యింట్లో క్కాబట్టి...

భా : పడుకుపోతున్నారు...ఏం కాంత మూర్తులండీ ..అన్నట్టు మొన్నటినుంచి మీతో చెప్పాలనుకుంటున్నాను. వింటున్నారా.

పం : వింటున్నాను.

భా . కాంతంగారు యివాళ ఒక చీర బేరం చేశారు. ఎంత బాగుందనుకున్నారు.

పం : ఆ. చాలా బాగుండి ఉంటుంది. వింటున్నాను.

భా : పోయిన దీపావళికి మీ మాట విన్నానా. యీ సంక్రాంతి కయినా... బట్టలకి మహా యిబ్బందిగా ఉంది. పెద్దది మరీ అధ్వాన్నంగా ఉంది. ఉన్న తెల్లచీర దాని ఓణీకి, పావడాలకీ చింపించాను. ఘాట్లాడరేమిటీ.

పం : వింటున్నాను. ఏముందీ...పాత అప్పులు తీరేలోగా కొత్త అప్పులు చెయ్యాలి.. అప్పులు తీరుస్తూ ఉండాలి. అంతే దాని అర్థం.

భా అసలు జీవితం అంటేనే అదేఅర్థం. ఎన్ని అప్పులు చెయ్యకుండా, ఎన్ని తీర్చకుండా జీవితాలు సాగుతాయండీ...తిండికీ గుడ్డకీ, తీర్చుకోవడ్గ అప్పులు చేసికోకపోతే ఎల్లాగ.

పం . అన్నట్టు అమ్మాయి ఏదీ...

భా . పక్కవారింట్లో...పిల్లల కార్యక్రమం వింటోంది.

పం : అమ్మణ్ణిని చూస్తే నాకు గుండెదడ వస్తుంది. యీడువాళ్లందరూ పట్టుపావడలతో తిరుగుతుంటే, దీనికి శుభ్రమయిన పావడ అయినా కొనలేక పోతున్నాను.

భా : చీర చింపించానుగా ... రెండు నెలలదాకా ఫరవాలేదు లెండి.

పం : మరి నీకు కనీసం ఏ వాయిలో లేవద్దూ. అయినవాళ్లని అందల మెక్కించాలని ఆశలు, గోచిలో ముడికయినా చాలని సంపాదన ..ఏమయినా సరే...రేపు నీకో రెండు చీరలూ – దానికి రెండు పావడలూ.. తెస్తాను యిబ్బంది లిల్లాగే ఉంటాయి

భా : ఏమిటి .చిన్నపిల్లాడిలా హైరాణ అయిపోతారు. మనలాంటి చిన్న సంసారాలకి అప్పులు కాకపోతే నిండు సంసారాలకి అవుతాయిటండీ. మనమయినా దూబరాగా చేస్తున్నామా. ఉన్నదాంట్లో తృప్తి, ఆనందం అనుభవించటం నేర్చుకోవాలి లేదు లేదు అనుకుంటూ ఎన్నని అమర్చుకోగలం. ఎన్నని సాధించగలం.

పం . అసలు సరిపెట్టుకోడానికే చాలటంలేదు. యింకోళ్లా వచ్చే విధానం కనబడదు.

భా : కనక మనం ఒకపని చేద్దాం. నేనూ అమ్మడూ కాఫీ మానేస్తాము. మీకోసం ఒక కప్పెడుమాత్రం కాచి యిస్తాము. మేము శుభ్రంగా తరవాణీ పెట్టుకొని అలవాటు చేసికుంటాము. ఏమంటారు?

పం : సరి...యిక చెప్పక్కర్లేదు... నెల నెలా డాక్టర్లకి ఫీజు పొయ్యాలి గావును.

భా : మరీ బాగుంది. తాతలనాటినుంచీ ఉన్న తరవాణీ మన హయాంలో నేగా మూలబడింది. ఏం ఫరవాలేదు.

పం: ఐతే నాకుమాత్రం కాఫీ ఎందుకూ ...నేనూ మానేస్తాను. అంతా తరవాణీ తాగుతాం. చవకకి చవక పుష్కలంగా తాగచ్చు.

భా : అదిగో అమ్మడు వస్తోంది....

అమ్మడు : అమ్మా ... మరేనే...రేడియోలో...కాఫీ తాగద్దని చెప్పారమ్మా.

భా : యింకే ... మనం యిక్కడనుకున్నదే, రేడియోలోనూ చెప్పారు. కాకపోతే మన సంపాదనేమిటి ఈ ఖర్చేమిటి.

పం : ఏమిటి నీధోరణి యివాళ విచిత్రంగా పోతోంది.

భా : విచిత్రం ఏమీకాదు. మీ మనస్సులోనూ ఉండేదే. మీరు భయపడి తలుచుకోరు. అంతమాత్రాన అవి దూరమూ పోవు. చూడండి. ముందు అమ్మడి పెళ్లి అవాలి. గొర్రెతోకలా ఎదుగూ బొదుగూ లేని సంసారం అయిపోయింది. కొంత క్లుప్తంలో క్లుప్తంగా పోవద్దూ. తిండి ఎంత తిన్నా చూసేవాడు లేడు. కాని సరియైన బట్టలేకపోతే లోకం దరికి రానివ్వదు.

పం : విజ్ఞానం పోలక బోస్తున్నావు. కాని ఏంలాభం.

భా : ఎందుకు లాభంలేదూ. రేపటి నుంచీ ఒక నియమంగా సాగిపోదాం వీలయినంతవరకు ఖర్చులేనితనంలో సుఖాలు అమర్చుకుందాం.

పం : ఏ ఎన్నికల్లోనో నిన్ను ప్రచారానికి పెట్టుకుంటే అవలీలగా గెలిచి పోతారు. కాని నీమాట వింటుంటే నాకూ నిజమేననిపిస్తోంది. ఆదాయపు హద్దుల్లో నివసించడం చేతగావాలి.

భా : నిజమయిన ముక్క చెప్పారు. పుడక పుడక రాచికొని అడవి తగులబెట్టాయిట. చిట్టిపొట్టి ఖర్చులన్నీ ఎందుకూ పనికిరాని ఒక పెద్ద ఖర్చయి, అవసరమయిన వాటికి అడ్డొచ్చి అప్పులపాలవుతారు.

పంతులు : నిజమే. కనుక నేను యీనాటినుంచి అన్ని చిల్లర ఖర్చులూ మానేస్తున్నాను. నువ్వు వేసిన కార్యక్రమమే నా జీవిత పథమవుతుంది. ఈ యింటి సౌభాగ్యమంతా యిక నీ చేతిలో ఉంచాను. నాకేమీ అక్కర్లేదు. పొద్దున్నే యింత తరవాణీ...మధ్యాహ్నం యింత తిండి. రాత్రిభోజనం...చూడు మరి.

భా : యింటిలో మనకి కావలసినవి నూటికి అరవైసామానులు మనమే చేసుకోవచ్చు. యివాళటినుంచి పెత్తనాలు మానేస్తాను. ఏమాత్రం అవకాశంఉన్నా నూలు తీస్తాను. చవకైన కూరలలో పసందైన పచ్చళ్లు చెయ్యడం నేరుస్తాను. ఉన్నా, లేకపోయినా, మన యిల్లంతా నవ్వుల్లో మునిగి, నిత్యకల్యాణం పచ్చతోరణంగా మారేట్టు చేస్తాను. కాని మనం అంతా నియమబద్ధంగా ఉండాలి :

పం : తప్పకుండా...యివాళనుంచీ మన గృహమేకదా స్వర్గసీమ......

★

ఓకామె:- (అమ్మకాలవానితో) "ఏమోయ్! నువ్వే కదూ! కిందటివారం వానన్నానెలు అమ్మకానికి తెచ్చేవ్! యీమాటు ఏమిటి తెచ్చేవ్!"

అమ్మకాల వాడు:- "ఈ మాటా అండి! నవరాలు తెచ్చానండి"

సా॥ రా॥ వెం॥ రాజేశ్వరరావు. శ్రీకాకుళం.

బహుమతి రు. 550
(గవర్నమెంటు రిజిష్టర్డు)
తెల్ల వెండ్రుకలను పోగొట్టును
రంగులనుచూచి మోసపోవద్దు. అది తాత్కాలికం. మా సువాసనగల 'మన్ మోహిని హేర్ ఆయిల్' అనేక వనమూలికలతో ఆయుర్వేద పద్ధతిలో తయారై 60 సం॥ల వయస్సువరకు వెండ్రుకలను నల్లగావుంచును. ఇదిగాక మెదడుకు చలవ నిచ్చును. 'ఉన్మాదము, తలనొప్పి' వగైరాజబ్బుల రానీయదు. 'జ్ఞాపకశక్తిని, కంటిచూపును వృద్ధి చేయును. కొద్దిగా నెరసివుంటే ఒక సీసా రు 3-8-0 3 సీసాలు రు. 9-0-0. సగము నెరసివుంటే ఒక సీసా రు. 5-0-0. 3 సీసాలు రు. 12/- పూర్తిగ నెరసివుంటే ఒకసీసా రు. 7/-లు. 3 శీసాలు రు. 19/-ఇది పనిచేయదని నిరూపించిన రూ. 500/-
BEHAR LABORATORIES.
(14) P. O. Rajdhanwar (H. Bagh.)